శకూ అక్కను చూట్టమంటే దిగులు ఇన్నేళ్ళు పోయి చూడనందుకు బాధ. ఆ ఊరు వెళ్ళటమంటే ఎడారిలో ప్రయాణం. ఎక్కడో పదిమైళ్ళ దూరంలో బస్సు వొది లేస్తుంది. అక్కణ్ణించి కాలినడక. లేక ఎడ్లబండి. ఇప్పట్లో వెళ్ళకపోతినో ఈ ఆంధ్రదేశం మళ్ళీ రావటం ఏ రెండేళ్ళకో!

శకూ అక్కనుదుట కుంకమ కని పించదు అని చాలసార్లు అనుకున్నాను. కాని మొట్టమొదట — ఆ సముద్రపు టొడ్డు అగ్రహారంలో, పగుళ్ళల్లోంచి రావి మొక్కలేల్చిన నాచు పట్టిన గోడలతో, పచ్చటి గడ్డి మొలచిన పై కప్పులతో గోల్కొండ శిధిలాల్లా ఉన్న ఆ భవనంలో శకూ అక్కను చూసినప్పుడు కోప మొచ్చింది. కుంకుమ తీసేసి అక్కను అవ మానపరుస్తున్నారు. భర్త లేనిది అని లోకానికి చాటుతున్నారు ఏ వొక్కరి రక్షణ లోనూ లేదు అని చిన్నబుచ్చుతున్నారు. ఏడుపొచ్చింది. నేను ఊహించుకున్నదాని కంటే మాసిపోయి కనిపించింది శకూ అక్క.

బళ్లో ఒకటో తరగతి చదువుకుంటున్న సుభాష్ నేను వెళ్ళిన పదిహేన్నిమిషాలకి వచ్చేడు. మామయ్యరా అంటే కొత్తగా చూశాడు. దగ్గరకు తీసుకుంటే బల వంతంగా ఏడుపు తెచ్చుకుని జారిపోయి వెళ్ళిపోయాడు.

శకూ అక్క మొదట నాన్నగారి ఆరో గ్యం గురించి అడిగింది హోమియో మందు వాడుతున్నారు సుగర్ తగ్గింది అని చెప్పాను. అమ్మ గురించి అడిగింది. బావుం దన్నాను. అక్క దురదృష్టానికి అమ్మ ఎప్పుడూ పడేబాధ చెప్పలేదు. అన్నయ్య గురించి అడిగింది. బాగా ఉన్నాడు. పిల్లలు —రేణు, వెంకటేశ్వర్లు, సుభ—గురించి ఎంతో తెలిసినట్టు అడిగింది. వాళ్ళని శకూ అక్క అసలు చూణ్నే లేదు, ఉత్త రాల్లో తప్ప. సుభని మిషనరీ ఇంగ్లీష్ మీడియమ్ నర్సరీలో చేర్పటానికి మూడొందలు డొనేషన్ కట్టాల్సొచ్చిందని నేను చెప్తుతుండగా — శూన్యంలో ఏవేవో చిత్రాలు చూసి—దుఃఖాన్ని ఆపుకోలేక మొదట బొటబొట కన్నీరు కార్చి మొఖం చేతులతో కప్పుకుని వెక్కివెక్కి ఏడ్చింది.

ఏడుపు విని ఆ గదిలోకి మామయ్య

వచ్చాడు. అత్త వచ్చింది. ఇంట్లో మనుషులు వచ్చారు. శకూ అక్కను చుట్టుముట్టారు. ఏమో అనుకున్నారు. నాకు వినిపించలేదు. అక్క ఏడుపంతా నా గుండెల్లో కురుస్తోంది. అక్క కన్నీరంతా నా కళ్లల్లో నిండిపోయింది.

దయ్యాలు చుట్టుముట్టినట్టయింది. కనీసం ఏడ్చుకోనివ్వలేదు. ఇద్దరు నన్ను బయటికి మోసుకొచ్చారు. ఆడాళ్ళు అక్కను వేరే గదిలోకి ఈడ్చుకుపోయారు. అట్లా చేయటం నాకు అవమానమయింది.

మన సాంఘిక వ్యవస్థలో ఏర్పడిన ఈ సంబంధాలు ఎంతవరకు మేలు చేస్తున్నాయో ఏమో. నన్ను చూసినాకా అక్కలో రేగిన దుఃఖం, ఆ ఏడుపు ఎందుకని? నేనేం చేయనందుకు? ఆమె ఏ తప్పు చేసినందుకు? కన్నీరు మున్నీరుగా గుండెలు అలిసిపోయేట్టు భోరున ఏడ్చింది ప్రయాణపు బడలిక, దప్పిక, ఆకలి ఏమీలేవు గుండె తరుక్కుపోయింది. అన్నయ్య, అమ్మ, నాన్నగారు, పిల్లలూ—మేము సుఖంగా బతుకుతున్నాం. ఎప్పుడూ ఇంత దుఃఖం ఎవ్వరమూ చూళ్ళేదు. కొంచెంసేపు కోపాలు, పట్టుదలలు తప్పించి ఆత్మని ఊపిరాడనీయకుండా ముంచేసే ఇంత కన్నీరు తెలీదు.

క్షణం క్రితం నన్ను ఆనందంతో పలకరించిన మామయ్య కొరకొర చూస్తున్నాడు.

అక్కడ కూచోలేక వీధిలోకి వెళ్లిపోయాడు.

నా లేతకళ్లతో పెళ్లిపందిరితో ఈ ఇల్లు చూశాను మామిడాకుల తోరణాల కింద పరుగులెత్తాను ఇప్పుడు—

ఈ పదేళ్ల కాలంలో సంఘం ఎంత మారిపోయిందని! మా పూర్వీకుల నివాసం విజయనగరం. ఆంధ్రరాష్ట్రం వచ్చిన కొత్తలో అన్నయ్యకి సెక్రటేరియట్‌లో ఉద్యోగం వచ్చింది. కర్నూల్‌లో చేరాడు. తర్వాత హైదరాబాద్. వాడి ఆరోగ్యం బాగా లేదని అమ్మా నాన్నా వెళ్లారు. తర్వాత ఏడు నన్నూ, అమ్మమ్మనూ తీసుకుపోయారు. అమ్మా నాన్నా హైదరాబాద్ వెళ్లిన ముందటేడు శకూ అక్క పెళ్లయింది. బావ బాగా చదువుకున్నవాడు. శ్రీకాకుళం జిల్లా. వందన్నర ఎకరాల ఆస్తి. అగ్రహారం భుక్తలు. వాళ్ల ఇళ్లు జమీందార్ల ఇళ్లల్లా ఉండేవి.

అప్పట్లో శకూ అక్కకి ఈ సంబంధం కుదిరిందంటే కారణం శకూ అక్క అందం. శకూ అక్కపాట. వాళ్ళ స్థాయిలో పెళ్లి చేయటానికి పల్లెటూళ్లో ఉన్న అయిదెకరాల భూమి ఆ చవక ధరల్లో మేము అమ్మకోవాల్సి వచ్చింది. ఆడపిల్ల ఒక్కతేకాబట్టి దాని పెళ్ళికి ఏలోటూ చేయకూడదని అమ్మ నాన్న అన్నయ్య పట్టుబట్టి ఘనంగా చేశారు.

కొన్నాళ్లకు పరిస్థితులు మారాయి. కిందకోర్టులో ఇనామ్‌దారీ వివాదాల్లో గెలుచుకున్న భూములు పై కోర్టులో రైతులు గెలుచుకున్నారు. ఒకప్పుడు బాగా బ్రతికిన కుటుంబం అవటంవలన దెబ్బ తిన్నారని విన్నానేగాని ఇంటికి కనీసం వెల్ల వేయించుకోలేని ఈస్థితికి దిగజారిపోయారని, శకూ అక్క ఇంత దుర్భరజీవితాన్ని భరిస్తున్నదని తెలీదు.

పెళ్లిపేరుతో శకూ అక్కని ఇటు విసిరేసి బ్రతుకు ఆశతో హైదరాబాద్ పారిపోయాము. వారసుడయిన కొడుకుకోసం, మిగిలిన ఈ ఇల్లూ ముప్ఫయి ఎకరాల భూమికోసం అక్కని ఈ గుహల్లో మరచిపోయాము. బావ పోయినప్పుడు అయిదేళ్ల క్రితం అమ్మ, నాన్న అన్నయ్య వచ్చి చూశారు. ఈ బాధ చెప్పలేదు. నాన్న ఉత్తరాలు రాస్తుంటాడు ఎప్పుడూ ఈ దయనీయ జీవితం గురించి రాయలేదు. బహుశా వాళ్ల దృష్టిలో ఇవి కష్టాలు కావేమో. ఈ కష్టాలనించి గట్టెక్కించేందుకు అశక్తులేమో వాళ్ళు.

ఆ రాత్రంతా నిద్రలేదు. అక్కను ఏదో మిష పెట్టి తీసుకుపోవడం తప్ప వేరే ఉపాయం తోచలేదు. మామగారితో నాన్నగారి అనారోగ్యం గురించి చెప్పి ఒప్పించి అక్కనీ సుభాష్‌నీ తీసుకుపోవాలి.

* * *

బ్రాంచి పోస్టాఫీస్ నించి దినపత్రిక తెచ్చి మామయ్యకి ఇవ్వటం సాంబం పని. ఆ తెచ్చే దారిలో సినిమా బొమ్మలు చూస్తాడు. వంశపారంపర్యమైన చర్మరోగమేదో సాంబంకి ఉంది చర్మంలో తడి కనిపించదు. పాడిబారిపోయి బూడిద పూసుకున్నట్టు ఉంటుంది ముఖంమీద, శరీరమంతటా సన్నటి నూలుపోగుల్లాగ పగుళ్లు. మెడ పొట్టిది తలకాయ భుజాల మీద పడుతుంది. అల్పమైన మనిషి.

పంచాయితీ లైబ్రరీనించి తను తీసుకెళ్లిన కాశీమజిలీ కథలు ఇవ్వటానికి ఉదయం వచ్చినప్పుడు పరిచయం. టీచర్ ఉద్యోగం కోసం పాట్లు పడుతున్నాట్ట. ఆరోగ్యంకోసం శ్రద్ధ తీసుకోమని చెపితే 'ఉద్యోగంలో చేరితే మందులు వాడుకుంటాను బాబుగారూ' అని జవాబు చెప్పినప్పుడు సాంబంమీద జాలేసింది.

ఉదయం మామయ్య నాగురించి కనీసం ఓ పదిమందితోనన్నా, వాళ్లు అడక్కపోయినా 'శకుంతలమ్మ తమ్ముడు; ఢిల్లీలో ఎనిమిదొందల రూపాయల ఉద్యోగం. ఐ ఎ ఎస్ ఆఫీసర్ అంటే కలక్టరవుతాడన్నమాట' అని అబద్ధాలు కలిపిచెప్పాడు. ఒకప్పుడు ఇంగ్లీషు కలక్టర్లు ఎంతతరచుగా తనని చూట్టానికి వచ్చేదీ చెప్పి అదే గొప్పతనం తనకి ఇప్పుడూ ఉన్నట్టుగా నాతో మాటాడుతూ వాళ్లతో ఓపాతికశాతం అబద్ధాలు చేర్చిచెప్పాడు మామయ్య మాటలు విన్న సాంబం మరింత భక్తివినయత చూపించాడు చేతులు నులుముకుని కిందమెట్టు మీద కూచున్నాడు

మనదేశానికి ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి. రాష్ట్రపతి కామరాజ్ నాడార్. మన దేశంలో ప్రధాన భాష తెలుగు. మళ్ళీ ఇంగ్లీషు వాళ్ళొస్తేనేగాని ఈ దేశం బాధలు తప్పవట.' ఇదీ సాంబం చదువు. సర్వీస్ కమీషన్ పరీక్షల్లో వచ్చిన వింత జవాబులు. టీచర్ ఉద్యోగం తప్పించి ఇంకేదన్నా వెతుక్కోవడం మంచిదని చెప్పాను.

స్వరాజ్యం వచ్చిన ఇరవైయేళ్ల తర్వాత కూడా ఆ ఊళ్లో అర్ధ బానిస విధానముంది. ఒకప్పుడు ఆ ఊళ్లోని రైతులంతా మామయ్య పొలంలో పనిచేసే కంబార్లు. శూద్రులు, బ్రాహ్మణులంటే సనాతనంగా ఏర్పడిన భక్తి, గౌరవం. ఎడంగా ఉంటారు సెకండరీ ట్రెయినింగ్ చదువుకున్న సాంబం కూడా 'బాబూగారూ', 'తమ ఆశీర్వాదం' అంటి మాటలు ఉపయోగించి తనని తనే చిన్నబుచ్చుకునేవాడు. ఇప్పటికీ సాంబం కులంవాళ్లు చాలామంది రైతులు దగ్గర కంబార్లుగా ఉన్నారు.

ఆ రోజు సాంబంని తోడు తీసుకుని సముద్రం చూడ్డానికి వెళ్లాను సముద్ర

మంటే శకూ అక్కకి ఎంతో ఇష్టం. వైజాగ్ పిన్నిగారింటికి వెళ్తే మహారాణీ పేట బీచ్‌లో పరుగులు తీసేది. నాకు బాగా గుర్తు 'వాళ్లూరుకు (బావగారి) సముద్రం చాలా దగ్గరట' పెళ్లిచూపుల తర్వాత అక్క నాతో చెప్పటం. పెళ్లయిన తర్వాత — మొట్టమొదటిసారి ఇక్కడికి వస్తున్నప్పుడు — చీకటిరాత్రి — పల్లకిలో కూచుని నిద్రమత్తుతో ఊగుతున్న నన్ను లేపి వా ముందువెనకల వస్తోన్న ఇరవై ముప్ఫయి ఎడ్లబళ్ల గంటల మోతలో 'తమ్ముడూ, ఆ సముద్రపు మోత విను. విన్నావురా' అని చెప్పటం నాకు బాగా గుర్తు. సంక్రాంతి పండక్కి బావతో వచ్చినప్పుడు 'ఆరుసార్లు సముద్రానికి వెళ్లాను. బావగారు అయిదుసార్లు తీసు కెళ్లారు. గ్రహణ స్నానాలకి ఒకసారి' అని స్వర్గం చూసిన ఆనందంతో శకూ అక్క చెప్పటం మరచిపోలేను.

కెరటాలు హోరున విరుచుకుపడి వైశాకాలువరకూ తడిపి వెనక్కి మళ్లి పోతున్నాయి. సముద్రపు పిట్టలూ నీటి కాకులూ వద్దున ఎగురుతూ సముద్రపు పురుగుల్ని ఏరుకుంటున్నాయి తూర్పున చూపు పరుగెత్తేంతదూరం బంగాళాఖాతం పడమట వెడల్పాటి ఇసిక మేటలు. మధ్య మధ్య మంచినీటి నెలమలు. సముద్రపు ఒడ్డంతా పంచవర్ష ప్రణాళికల భాగంగా పెంచిన కొన్నివేల ఎకరాల సరుగుడు తోటలు. ఆ తోటలకూ సముద్రానికీ మధ్య మారు గక్షిణాగా ముదురు బూడిద రంగు పెంకుటిళ్ల పల్లె. ఆ పల్లె సమీపంలో పడవలు. ఆకాశంలోకి లేచిన జెండాలు.

'ఇంక ఇక్కడ కూచుందాం' అని ఆగేను.

వొద్దు తలూపి 'అటు పదండి బాబు గారూ' అన్నాడు సాంబం.

'ఏం!' అంటే —

చేపలమ్ముకునే ఒక తురకబ్బాయి మోజులోపడి సాంబం కులంపిల్ల గర్భం తెచ్చుకుని సముద్రంలో పడి చనిపోయిం దంట. నేను కూచుందామన్నచోట ఆపిల్లను పాతారంట.

ఒక్కొక్క ఇసిక రేణువు ఒక్కొక్క కథ చూపుంటాయక్కడ.

ఆ పల్లెను ఓ ఫర్లాంగు దూరాన నేను సముద్రానికి ఎదురుచేసి సాంబం సరుగుడు తోటలకి ఎదురుచేసి ఎదురెదురుగా కూచున్నాం.

సాంబంతో మాట్లాట్టం సరదాగా ఉంది. తల్లీ తండ్రీ లేరట. వాళ్ల మామ పెంచా డట. చిన్నతనంలో తల్లిదండ్రుల ప్రేమను కోల్పోయిన వాళ్లమీద నాకు ఒక అభి ప్రాయముంది. వాళ్లు సామాన్యంగా పిరికి వాళ్లవుతారు. లేదా క్రూరులవుతారు. సాంబం పిరికి గొంతుకు ఇదొక కారణ మయ్యుండాలి. తండ్రి ఆస్తి నాలుగెకరాలు ఉందంట. ఆ భూమి సావుకారు అప్పు తీర్చటానికి అమ్మేయాల్సి ఉంటుందంట. అప్పు తీర్చమని, లేకపోతే కోర్టుకు వెళ్తా నని భయపెడుతున్నాడు. ఎవరూ కొనకుండా చేసి భూమికి ధర రానియ్యటంలేదు అని సొంత బాధలు చెప్పుకున్నాడు.

జమీందారు నించి భూమి రైతు కిచ్చి ప్రభుత్వం ఏం మేలుచేసింది. అప్పు లిచ్చే సావుకారు చేతుల్లో పెట్టింది. ఈమాత్రా నికే దున్నేవాడికే భూమి అని ప్రచారం, జమీందారీ రద్దు అని శాసనం ఎందుకో తెలీదు. ఈ ఇనాందారీ రద్దు రాకపోతే శకూ అక్కదశ ఇట్లా ఉండేది కాదు.

ఆ పల్లెనించి మావేపు రంగుదుస్తుల పేంట్ మార్కు కుర్రాడు వస్తోంటే సాంబం చూసి, లేచినిలబడి చప్పట్లుకొట్టి కేకేసి పిలిచాడు. 'చేపల ఇనస్పెక్టరండి బాబుగారు మా దొడ్డమనిషి' అన్నాడు నాతో సాంబం.

'మనూర్లోనే తమ మామయ్యగారింటిలో పంచాయితీబోర్డు పక్కగదిలో ఉండేవాడు తమ కులమే. ఆరేడు నెలలయింది పక్క ఊరెళ్ళిపోయి' చెప్పి అటు ఆయన వస్తున్న వేపు చూసి 'సుధాకరరావు అంటారు. పాట లంటే సెవి కోసుకుంటాడు. నాటకాలంటే ఎంతదూరమన్నా ఎల్లి సూసొస్తాడు.'

సాంబం అడక్కుండానే చాలా వివరాలు చెప్తాడు.

సుధాకర్రావు అంతదూరం నించే 'సరు గుడు తోటలొదిలేసి ఇలా దిగబడ్డావేం' అని నావేపు కొత్తగా చూసి, చూపులు తిప్పుకుని నీ దగ్గర ఈరోజా మకాం అను కున్నా కాని ప్రెసిడెంటుగారు కందాకి చెప్పారు. రావటం మానేసానని నింద.' అంటూ ఇసికలో కూలబడ్డాడు.

'సుభాష్ బాబుకి మామయ్యగారు' అని పరిచయంచేసి నా గురించి చెప్తున్నాడు సాంబం.

'అంటే శకుంతలమ్మగారి—'

'తమ్ముణ్ణి' అన్నాను.

'ప్రెసిడెంట్‌గారు మీ గురించి చెప్పా రొకసారి' అన్నాడు సుధాకర్రావు

అతడి చూపుల్లో నా దగ్గర స్నేహితులు గుర్తుకొచ్చారు. ఎదటివాళ్ల మంచితనాన్ని నమ్మి మాటాడే గొంతు. శ్యామల గుర్తు కొచ్చింది.

నా పేరు వెనక ఉన్న ఐ ఎ ఎస్ గురించి చెప్పాడు. ఆ అక్షరాల బరువు మామయ్య ఇచ్చిన అంకెలతో చెప్పాడు సాంబం.

'మీరు బాగా పాడతారని—'

తన కళని ఇతర్లు గుర్తించినప్పుడు కలిగే ఆనందంతో నవ్వు. ఉంగరాల జుత్తు. చందనం రంగు శరీరం. ఉన్న జీవితానికి శాంతించగల కళ్ళు.

ఇసికలో పడుకున్నాను.

మల్లీశ్వరిలోని ఆకాశవీదిలో పాడేడు. కొండగాలి వీచింది పాడేడు. చుక్కలన్నీ కొండమీద పాడేడు. యెలుతురంతా మేసి పాడేడు.

వెల్లకిలా పడుకుని చూస్తున్నాను.

ఇదే పెన్నపాడేడు. మాట్లాడని మల్లె మొగ్గపాడేడు. క్షేత్రయ్య పదం పాడేడు. జానపద గేయం రాజారమ్మన్నాడు పాడేడు.

అక్కడ సంగీతం శృంగారమయింది. శృంగారం యవ్వనమయింది. యవ్వనం పరిమళ మయింది. పరిమళం సాగర సమీరమయింది. సాగర సమీరం ఆత్మని ఆక్రందనయింది. ఆ ఆక్రందన అంగాంగాల్లో పరుగు తీసింది.

పక్కకి వొరిగి సముద్రాన్ని చూశాను. సహస్రకోటి తంత్రువుల వీణమీద పవనుడి వేళ్లు నాట్యమాడుతున్నాయి.

సాంబం సరుగుడు తోటల కేసి చూస్తున్నాడు. శూన్యంలోకి చూస్తున్న సుధాకర్రావుని చూశాను. నాకంటే ఒకటి రెండేళ్లు పెద్దుండొచ్చు. యవ్వనం సంస్కారంతోనూ, సాధుత్వంతోనూ కళాత్మ కంగా ఉంది. అతడి యవ్వనానికి కోరికల ముదురు రంగులేదు ఉద్రేకం వేడి తక్కువ.



ప్రత్యేక చికిత్స
Licen..d under M. & T. P.
Act — Rule (83)
...ఖనము ... నరాల బలహీనత ... ఒక్క 1 సీసా రూ 27/-. ... ముందుగా పంపాలి.
డా. రత్నం సన్స్, (Estd 1904)
... New Malakpet,
హైదరాబాద్ – 36 ఆం. ప్ర.



... శక్తివంతం, ... 3 బ్యాండ్ ...
ALL WORLD AGENCY
Kalyanpura, Delhi-6.

ఉచితం! ఉచితం! ఉచితం!
తెల్ల మచ్చలు
మా అనుభవసిద్ధమైన ఆయుర్వేద ఔషధం 'డాగాశత్రు' శాశ్వతంగా తెల్లమచ్చలను పోగొట్టును. దాని శక్తిని ఒక వారం లోపునే చూపును. చర్మం స్వాభావికరూపం పొందును. రోగులస్థితి పూర్తిగ తెలపండి. ప్రచారంకొరకు పైన్భాగమందు సీసా ఒకటి ఉచితంగా 1000 మందికి పంపెదము. ఒక దఫా ప్రకటింపబడు. వ్రాయండి. Manager,
RAM PHARMACY-6·
P. O. KatriSarai (Gaya)

కుంకుమ

కళ్ళల్లో త్యాగం చేసి పోగేసుకున్న తెల్ల తామరెక్కువ. కన్నీటి చినుకులకు కరిగి పోయే కాటుకలాంటి లేతమనసు.

తిరిగి వస్తున్నప్పుడు సరుగుడు తోట మధ్యలో ఉండగా 'తమరు వెళ్తూండండి' అని ఇసికలో ముత్యాలనో, ఆరుద్రపురుగులనో వెతుక్కుంటున్నట్టుగా చూస్తూ ఉత్తరంగా వెళ్ళిపోయాడు సాంబం.

కొంచెం ముందుకి నడిచినాకా 'అడుగులు కన్పించివాయి' అన్నాడు సుధాకర్రావు.

అర్థం కాలేదు నాకు.

'ప్రేమ' అన్నాడు ఈసారి. చెట్లమానుల చాటులో సాంబం తప్పిపోయిన వేపు చూస్తున్నాడు సుధాకర్రావు.

ప్రియురాలు సరుగుడు పుల్లల మోపం మీద వచ్చిందట. అడుగుజాడ వెతుక్కొని సాంబం.

శ్యామలని కలియటానికి నాకు కళా భవన్లో ఎగ్జిబిషన్లూ, భాషా నిలయంలో ఉపన్యాసాలూ, వై ఎమ్సి ఏలో సభలూ, రవీంద్ర భారతిలో నృత్యాలూ నాటకాలూ, జూబిలీ హాల్లో, మాక్స్ముల్లర్ భవన్లో, అమెరికన్ కల్చరల్ సెంటర్లో సాంస్కృతిక కార్యక్రమాలు మా సంకేతాలు.

చర్మరోగం ఉన్న సాంబం ప్రేమ ప్రమాదకరమైనది. జాతికీ, సంఘానికీ ద్రోహం.

'ఆ అమ్మాయితో ఈ మాఘంలో పెళ్ళి లెండి'

ఈ మాట మరింత కటువుగా ఉంది నాకు.

'తండ్రి చిన్నప్పుడే పోయాడు పాపం. మామ పెంచాడు. ఆయనే ఈ పెళ్ళి చేస్తున్నది.

సుధాకర్రావు మాట వింతగా విన్పించింది. తల్లీ తండ్రీ చిన్ననాడే పోయినట్టు సాంబం ఇప్పుడే చెప్పాడు. తండ్రి మాత్రమే పోయినట్టు సుధాకర్రావు చెప్తున్నాడు.

'తల్లి కూడా పోయింది కదా?'

'పిళ్ళకులంలో మారు మనువుంది. భర్తపోయిన కొన్నాళ్ళకి ఆమెకు రెండో పెళ్ళి చేసారు. ఆమె అదిగో ఆ పల్లెలో. తల్లికి రెండో పెళ్ళి సాంబంకి చిన్నతనం. నాతోకూడా మొదట ఇదే అబద్ధం చెప్పాడు. అడక్కుండానే తల్లీ తండ్రీ పోయారని చెప్తాడు. అట్లాగే చెప్పాడు కదా మీతో?'

'అవును'

నేను సాంబాన్ని క్షమించలేక పోయాను.

నాతోపాటే సుధాకర్రావు ఇంటికి వచ్చాడు.

* * *

పంచాయితీ కార్యాలయం అని రాసిన బోర్డున్న గది దగ్గర వరండాలో, పూర్వ కాలపు హోదాను గుర్తుగా ఉన్న నగిషీ చెక్కిన కుర్చీలో మామయ్య కూచొనున్నాడు. తూర్పువక్క రాటకి చేరగలబడి నుదుట పొడవాటి కుంకుమ బొట్టున్న మెలి తిరిగిన మీసాలున్న ఏళ్ళు ముదిరినాయన కూచొనున్నాడు. ఆయన చెవులకి బంగారపు గుళ్ళు వేలాడుతున్నాయి. పిపు వీపుదిక జుత్తు వేలాడుతోంది. అక్కడ టీ తాగేకి ఉంచిన రెండు వెండిగ్లాసు లున్నాయి.

మొత్తం ఆ భవనం దక్షిణంగా ఎదురు చేసి ఉంటుంది. ఆ ఊళ్లో ఆ భవనం ముళ్ళ తుప్పల మధ్య ఆకురాల్చిన మహా వృక్షంలా కన్పిస్తుంది.

వాకిట్లో మేముండగా చాల ఆప్యాయతతో మామయ్య సుధాకర్రావుని పిలిచి కూచోమన్నాడు. సుధాకర్రావుతో మామయ్య మాటాడుతోంటే నేను లోపలి కెళ్ళాను.

వెలిగించిన అరికేన్ లాంతరు తెచ్చి గదిలో గుజానికి వేలాడేసి పెట్టి పనివాడు వెళ్ళి పోయాడు.

'ఎక్కడి కెళ్ళావురా?' అడిగింది శకూ అక్క.

'సముద్రానికి' అన్నాను.

శకూ అక్క కొంతసేపు ఆపుకోవాలని ప్రయత్నం చేసి శక్తి చాలక కట్టలు తెంచుకున్న కెరటాలతో మళ్ళీ ఏడ్చింది.

బావ పోయాడన్న బాధ. అమ్మ, నాన్న, అన్నయ్య తమ్ముడు దూరం చేసారన్న బాధ. తనకి ఏదో కావాలన్న బాధ. ఎవరో లేక పోయారన్న బాధ. అందరిలా తనని బతకనివ్వడం లేదన్న బాధ. తనబాధ ఎవ్వరికీ ఎందుకు అర్థం కావడంలేదన్న బాధ. అర్థమయి కూడా తనని రక్షించటం లేదన్న బాధ. ఆ బాధలన్నీ గుండెను పిండుతోంటే ఏడుస్తోంది.

నాలుగేళ్ళ కితం—నా చదువులకి, నాన్నగారి డైబిటీస్కీ, వదిన కాన్పులకీ, చిన్న

పెళ్ళిళ్ళ జబ్బులకి డబ్బు చాలక అప్పు పుట్టక బాధ పడుతోంటే శకూ అక్కకి ఒక ఉత్తరం రాశాను. డబ్బు ఏమన్నా పంపించమని. అక్క రెండొందలు పంపింది. శకూ అక్క పంపించిందని అన్నయ్యకు ఇవ్వబోతే తిట్టాడు. అప్పుడు శకూ అక్క ఆ డబ్బు ఎట్లా పంపించిందో తెలీదు. ఈ ఆస్తికి, ఈ సంపన్నతకి అధికారిణి. సుభాష్ వారసుడు. వాడిని పెంచి పెద్ద చెయ్యాలి. అదీ నా ఊహ. కాని శకూ అక్క చేతుల్లోకి డబ్బు రాదు. సరుగుడు తోటలు 'మీద, పొలంమీద చాలా అప్పులున్నాయి. బంగారం చాలా మురిగిపోయింది. అన్నయ్య అప్పుడు ఎందుకు తిట్టాడో ఇక్కడ అర్థమయింది. ఒక్కదగ్గర మాత్రం నా ఊహ తప్పుకాలేదు. శకూ అక్క చీపురుపుల్ల కూడా ముట్టుకో అక్కరలేదు చాలామంది పనివాళ్ళున్నారు. వాళ్ళే చేస్తారు.

శకూ అక్కకేం కావాలో నాకు తెలుసు. నుదుట కుంకుమ. మహానగరాల్లో శకూ అక్క వయసువాళ్ళ జీవితంలోని తీయని ఆశలతో, ఉన్నతమైన ఆశయాలతో, చేతి నిండా పనితో, అందమైన జీవితంతో కని పించినపుడు శకూ అక్క స్మృతి వెలిగేది. శకూ అక్క ఆస్తి వీళ్ళల్లో ఎంతమందికి ఉంటుంది అనుకునేవాడిని. కాని చిటికెడు కుంకమని కూడా నుదుట పెట్టుకోలేని శకూ అక్క పేదరికాన్ని ఊహించనవ్వా లేదు.

పాంబం తల్లికి పెళ్ళిచేసిన ఆ తల్లి దండ్రులు తెలివైనవాళ్ళు. అది నీతిగా, ధర్మంగా అంగీకరించిన ఆ కుల పెద్దలు వ్యక్తి అవసరాలని గుర్తించగలిగారు. తమ బాధ్యతను నిర్వర్తించుకున్నారు. కుటుంబ గౌరవం, కులధర్మం, భర్తమీద అనురాగం, మాతృప్రేమ—ఇవన్నీ బయిటికి చెప్పుకునే పచ్చి అబద్ధాలు ఇంతకంటే సతీ సహగ మనం నయం నిలువునా వేసి చంపడం న్యాయం. ఉరికంబాలికి ఎక్కించడం సుఖం.

శకూ అక్క ఏడుపు విని మామగారు లోపలికొచ్చాడు. ఆయనతో నుదుట పాడవాటి కుంకుమబొట్టున్న మెలితిరిగిన మీసాల వయసు మళ్ళినాయన వచ్చాడు.

ఆయన శకూ అక్కదగ్గరకొచ్చి ఒక చేత్తో భుజంపట్టి, నడినెత్తిమీది జుత్తు పాయతీసి, అక్కనుదుట కుంకుమపెట్టి, కళ్ళల్లోకి తీవ్రంగాచూసి, 'ఎవరు నువ్వు? నీ పేరేమిటి?' అని భయపెట్టే గొంతుతో అడుగుతోంటే మొదట నాకు అర్థం కాలేదు. శకూ అక్క మాట్లాడలేదు.

ఆ ఊళ్ళో, చేపలమ్ముకునే తురకబ్బాయి మోజులోపడి ఒక శూద్రపుపిల్ల గర్భం తెచ్చుకుని సముద్రంలోపడి చనిపోయిందట. అది దయ్యమయి శకూ అక్కను పట్టుకుని 'సముద్రం' 'సముద్రం'అని కేకలేస్తుందట. మొట్టమొదటిసారి ఆ దయ్యం పట్టుకున్నప్పుడు కత్తిపట్టుకుని శకూ అక్క పెరట్లోని పూల మొక్కల్ని ఒక్కటి మిగల్చకుండా నరికేసిందట. పూల కుండీలన్నిటినీ విరగ్గొట్టేసిందట. నిన్నటినుంచి శకూ అక్క ఏడుపుతో మామయ్యకు అనుమానం కలిగి భూతవైద్యుణ్ణి రప్పించాడు.

ఆ భూతవైద్యుడు పకపకలించి కటువుగా 'ఎవరు నువ్వు?' అని పట్టుకున్న శకూ అక్క జుత్తు పాయను బిగిస్తున్నాడు. ఇంకా ఏమిటేమిటో చేసేట్టున్నాడు. శకూ అక్క మొదట్లో తప్పించుకునే ప్రయత్నం చేసి తర్వాత నా వేపు చూస మానుకుంది. మాటాడలేదు. ఇట్లా మాటాడకపోవడం, ఏడ్వడం, తొందరగా జవాబు చెప్పకపోవటం తురకబ్బాయి మోజులో పడ్డ శూద్రపుపిల్ల దయ్యం లక్షణమట! మొండిదట

'ఇదిగో ముందు ఆ జుత్తు విడిచిపెట్టు' అని అరిచాను. ఆ భూతవైద్యుడు వినిపించుకోలేదు. నా గొంతు విని నన్ను చూసి జడిసి మామయ్య వెనక్కి తప్పుకున్నాడు.

చుట్టూ చేరిన మనుషుల గుంపుని చీల్చుకుంటూ 'విడిచిపెట్టు' అని గట్టిగా అరచి బలవంతంగా వాడిని బయటికి నెట్టాను. 'వెళ్ళండి' అని బిగ్గరగా అరిచాను. ఒకరిద్దరు నన్ను ఆపబోతోంటే వాళ్ళని విదిలించుకున్నాను. వాళ్ళ నక్కడ తన్నాలన్నంత ఉద్రేకం కలిగింది. అంతా అక్కణ్ణించి వెళ్ళిపోయారు.

ఈ గొడవకి సుధాకర్రావు వచ్చాడు.

పాంబని తీసుకురమ్మని ఆయన్ని పంపించాను.

శకూ అక్క పిచ్చిగా కూచుంది మంచం మీద. జరజరా కన్నీళ్ళు కళ్ళల్లోంచి జారిపోతున్నాయి.

నా గొంతు చల్లారింది. 'సుభాష్ ఎక్కడుంటాడు?' అడిగాను.

కొంచెంసేపు నన్ను చూసి 'ఇలా చంపుతున్నారా' అంది మళ్ళీ కన్నీళ్ళు. మళ్ళీ వెక్కి వెక్కి లోలోపల కుక్కుకుంటోన్న దుఃఖం

'ఏడవొద్దక్కా' అంటున్నానేకాని ఏడవటానిక్కూడ స్వేచ్ఛలేని అక్కడ శకూ అక్క భరిస్తోన్న శిక్ష నాకు అర్థమౌతోంది.





ప్రతినిధులు లేని ప్రాంతములందు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయవలెను. ఇతర వివరములకు మీ స్థానిక డీలర్లను సంప్రదించండి లేక మాకు వ్రాయండి. * మెసర్స్ ఆర్. ఎం. ఎస్. రేడియో హౌస్, 114, ..., తిరుత్తురైపూండి (తంజావూరు జిల్లా). * మె॥ గణేష్ ట్రేడింగ్ ఏజెన్సీస్, 64, గురు ... వీధి, తిరుచెంగోడు (సేలం జిల్లా). * మె॥ ... రేడియో హౌస్, 284, ... రామనాథ్ రోడ్, మదురై-9 (ఎస్. ఐ.). * మె॥ రాధా కార్పొరేషన్, నెం. 6, ... అమ్మన్ కోవిల్ వీధి, దిండిగల్ (మదురై జిల్లా). * మె॥ విజయరాజ్ రేడియో సర్వీస్ సెంటర్, 103/..., మెయిన్ రోడ్, రామనాథపురం. * మెసర్స్ ది ... ఏజెన్సీస్, 42-..., ... వీధి, సేలం (సేలం జిల్లా)

కుంకుమం

'సుభాష్ ఎక్కడుంటాడు?' మళ్లీ అడిగాను.

కన్నీటి పెదాలతోనే 'దేవాలయందగ్గర' తీసుకురమ్మని ఇంట్లోని కంబారిని పంపించాను.

'ఇప్పుడు మనం వెళ్లిపోవాలి. నువ్వు తయారవక్కా.'

నా చొక్కాలూ అవీ బేగ్‌లో సర్దుకున్నాను.

అక్క అట్లానే ఆ పెట్టిమంచంమీది నించి కదలక చూస్తోంటే 'మనం వెళ్లిపోవాలి' అని 'ఇంతకీ నీకు ఇష్టమున్నట్లా లేనట్లా? నువ్వవస్తావా?' అని అడిగాను.

అట్లాంటి నా ప్రశ్న ఎంత బాధిస్తుందో కూడా నాకా సమయంలో తోచలేదు.

'ఆఁ' అంది.

'మరి తయారవు. సాంబం వస్తే బండి ఏర్పాటు చేయిస్తాడు'

శకూ అక్క లేచి చిన్న ట్రంకుపెట్టె సర్దుతోంది.

సుధాకర్రావు వచ్చి 'సాంబం ఇంకా రాలేదు' అన్నాడు.

* * *

సుధాకర్రావే బండి ఏర్పాటు చేయించాడు. మాకు తోడుగా వచ్చాడు. సుభాష్‌ని గాచేసారు. ఇవ్వలేదు. పెద్ద పోట్లాటయింది. అయినా శకూ అక్కను అక్కడుంచదలచ లేదు.

సుభాష్‌కోసం ఏడుస్తోంది.

శకూ అక్క ఏడుస్తోంటే నాక్కోపం.

కొంచెంసేపు వాళ్తోపాటు ఓదార్పు కబుర్లు చెప్పిన సుధాకర్రావు గొంతు మధ్యలో ఆగిపోయింది. 'ఏమిటి మాటాడరేం?' అని ముఖం తిప్పబోతే చెంపల చల్లగా కన్నీరు.

'ఎందు కేడుస్తున్నారు? ఎందు కేడుస్తున్నారు?' అంటే.

'రెండేళ్లు ఈ చిత్రహింస చూశాన్నేను. కాని రక్షించలేకపోయాను. నేను పరాయివాడిని. రక్షించే అధికారంలేదు. హక్కులేదు తమ్ముడు మీరు. ధైర్యంగా ఎదిరించి తిట్టి ఆ క్రూరహింసలనించి రక్షించగలిగారు. తమ్ముడంటే, అన్నంటే, నాన్నంటే,

అక్కంటే, భార్యంటే, కొడుకంటే అధికారాలు పొందడం, ఒకరిమీద ఒకరు అధికారాలు పొంది ఒకర్నొకరు రక్షించుకోవడం.'

అందుకేనా సుధాకర్రావు కన్నీరు పెట్టుకున్నది?

'నేను ఏమీ చెయ్యలేక, ఆ పక్కగదిలోనే ఉండి ఆ బాధలు చూడలేక అక్కయ్యని తప్పించుకని పొరుగూరు వెళ్ళిపోయాను. ఎందుకట్లా హింసిస్తున్నారని ఏ అధికారంతో అడగ్గలను? దానికి తోడు నా వయసు'

సొంత దుఃఖంలో శకూ అక్క.

ఎడ్లగంటల గణగణ మోత. బండి చక్రం రాళ్ళమీంచి నడుస్తున్న శబ్దం. ఎద్దుల అడుగుల క్రమబద్ధమైన లయ. బండి యిరుసు కిర్రుకిర్రు రాగం. సముద్రపు హోరు. చల్లగాలి.

సుధాకర్రావు గొంతు శకూ అక్క వింటో లేదో.

బలహీనమైన గొంతుతో ఏడుస్తోనే ఉంది.

'రావటం ఇష్టంలేదా?' అని అడిగితే నోరు విప్పదు.

మాతృప్రేమ అట్లాంటిది. నిజమేకాని మనిషి సొంతబాధలనించి తప్పించుకోవటం కంటే ఏ ప్రేమా, ఏ బాధ్యతా గొప్పది కాదు ప్రేమనే, బాధ్యతనే మనిషి లెక్కిస్తే పిల్లల్ని విడిచిపెట్టి ఆత్మహత్యలకి తెగించడాలూ, సంసారాలని వొదిలేసి సన్యాసుల్లో చేరిపోవడాలూ, తల్లీ తండ్రిని మరచిపోయి పారిపోవడాలూ ఉండేవికావు. అక్కడ ఊపి రాడని ఆ చీకటి గుహల్లో ఉంటం అక్కకి ఇష్టంలేదని భాషతోకాక కన్నీటితో చెప్పింది. మామగారికి సుభాష్ కావాలిగాని శకూ అక్క అక్కర్లేదు. కాని నాకు శకూ అక్క కావాలి.

వేకువజాముకి మా బండి జంక్షన్ చేరుకుంది. మాతోపాటు స్టేషన్ వరకూ వస్తానన్న సుధాకర్రావు బస్సు వచ్చినప్పుడు 'నేను ఉంటాను' అంటూ ముఖం తిప్పుకున్నాడు. బస్సు పరుగు హెచ్చిన కొద్దీ సుధాకర్రావు చిన్నవయి, ఇంకా చిన్నవయి చివరికి అక్కడి నేలరంగులో, అక్కడి ఆకాశం రంగింలో కలిసిపోయాడు. ●



ఒకసారి

కాదు— రెండుసార్లు

కాదు— మూడుసార్లు

కాదు— వందసార్లు— వెయ్యిసార్లు— లక్షసార్లు— నిన్ను తిడతాను. నే తిడతాను నిన్ను నే తిడతాను.

నాకు హక్కుంది. తిట్టడానికి హక్కుంది. నిన్ను నే తిట్టడానికి హక్కుంది.— నాకు హక్కుంది.

నువ్వు ఆఫీసుకి వస్తే తిడతాను. రాకపోతే తిడతాను. పని అసలు చెయ్యకపోతే తిడతాను. సరిగా చెయ్యకపోతే తిడతాను. ఆఫీసులో నువ్వు నిద్దరోతే తిడతాను. నన్ను నిద్ర లేపితే తిడతాను, లేపకపోతే తిడతాను.

ఆఫీసు గడియారం తిరిగితే తిడతా, తిరక్కపోతే తిడతా. నిన్ను తిట్టడానికి నాకు పూర్తి హక్కుంది.

నువు నాకింద పనిచేస్తున్నావ్. నా ఆఫీసులో పనిచేస్తున్నావ్. ఇదినా సంస్థ. నువ్వు నా కింద ఉద్యోగివి. నాచే నియమింపబడిన ఉద్యోగివి. కంపెనీ అభివృద్ధికి రావాలంటే నిన్ను నే తిట్టితీరాలి. నువు పడితీరాలి. తప్పదు.

ఈ సంస్థ స్థాపించి ఎన్నేళ్ళయిందో తెలుసా?— ఇన్నేళ్ళుగ కంపెనీలో ఎంతమంది పనిచేశారో, అంతమందీ నాచేత తిట్లు తిన్నవాళ్ళే! ఎన్నిసార్లు వాళ్ళు ఎన్ని తిట్లు తిన్నారో తెలుసా?— నీకు తెలుసా?— వాళ్ళంతా అలా తిట్లు తినటంవల్లనే ఈ కంపెనీ ఈనాడింత అభివృద్ధిలో వుంది.

నిన్ను నేనెంత తిడితే— నువు నాచేత ఎన్నితిట్లుపడితే— అంతా నీ మేలుకే అనుకో. అంతకంతా నీకు ఆయుర్వృద్ధే అనుకో.

ఇంకొక్కసంగతి మొదట భయపడతావు. ఒకటిరెండు పుచ్చుకున్నాక భయంతీరి అలవాటు పడిపోతావ్. అలాగ్గే ఈ తిట్లున్నూ. మొట్టమొదటి తిట్టే కాస్త బాధనిపిస్తుంది తరువాత నువ్వే అలవాటు పడిపోతావ్.

నాకింద పనిచేసినవాళ్ళు ఈనాడు గొప్పగొప్ప పదవుల్లో హోదాల్లో వున్నారంటే ఏమనుకున్నావ్ దానికిలక్షం?— అదంతా నా తిట్ల మహిమే. ఆనాడు నే తిట్టిన తిట్లే, ఈనాడు వాళ్ళకి కవచాలు శిరమంకులు. నాచేత తిట్లుతిన్నవాళ్ళలో ఒకడు మంత్రి పదవికూడా అలంకరించాడు. వాడి నెవరేం తిట్టుకున్నాసరే ఈనాడు వాడు ఖాతర్ చెయ్యడు. వాడివనే వాడిది. వాడి లక్ష్యమే వాడిది. వాడి ధ్యేయమే వాడిది అందుకనే జీవితరంగంలో జయించుకు రాగల్గుతున్నాడు చూశావా, మరి?—

నిన్ను నేను తిట్టేటప్పుడు చెడమొగం పెట్టక, తిట్లు తినలేనివాడు లోకంలో ఎందుకూ కొరగాడు.

ఇంకా నీకు పెళ్ళి పెటాకులూ లేదు. పెళ్లయినట్లయితే తిట్లుకింత రుచిచూసేవాడివి కాదు.

బాల్యంలో తల్లిదండ్రులచేత, విద్యాభ్యాసమప్పుడు గురువులచేతా, ఉద్యోగకాలంలో ఆఫీసర్లచేతా, వివాహానంతరం భార్యాబిడ్డలచేతా తిట్లుతిని, — వార్ధక్యమందు పీటవేసుకుని తీరు వేసుకున్నవాడే మానవుడు. కానివాడు మానవుడు కాడు.